## చందానగర్ లో 'కంట్రీ చికెన్ కో'

# అవుట్‌లెట్ ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్19(కెరటం ప్రతినిధి)**

ప్రపంచంలోనే మొదటి, భారతదేశంలో అత్యంత ప్రీమియం కంట్రీ చికెన్ బ్రాండ్ 'కంట్రీ చికెన్ కో' 7వ అవుట్‌లెట్‌ను చందానగర్లో, అరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు కోడి రుచి అమోఘమన్నారు. ఈ బ్రాండ్ మరింతగా విస్తరించాల న్నారు. జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్, మాదాపూర్ వి పూజిత గౌడ్, కార్పొరేటర్, హఫీజ్ పేట సందీప్ కుమార్ సుల్తానియా, సెక్రటరీ, పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, తెలంగాణ గౌతమ్ పోట్రు, సిఈవో-ఎస్ఈఆర్‌పి, తెలంగాణ విద్యా సాగర్ గారు, స్త్రీటీ నిధి - ఎండి రజిత, ఎండి - ఎస్ఈఆర్‌పి, తెలంగాణ. సాయికేష్ గౌడ్, వ్యవస్థాపకుడు, సిఈవో ఈ కార్యక్రమంలో కో-ఫౌండర్-సిఓఓ మహ్మద్ సమీ ఉద్దీన్, కంట్రీ చికెన్ కో సిఎస్ఓ అభిషేక్ పటావర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంట్రీ చికెన్ ఫౌండర్, సీఈవో జీ సాయికేష్ గౌడ్ మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సరాల పాటు సాగిన విశేషమైన ప్రయాణంలో 'కంట్రీ చికెన్ కో' హైదరాబాద్‌లో ఓ సంచలనం అన్నారు. ఈ బ్రాండ్ చందానగర్లో మరో కొత్త స్టోర్‌ను ప్రారంభించడం ద్వారా నగరంలోని నాటుకోడి, ఆరోగ్య స్పృహ కలిగిన ఔత్సాహికులను ఆనందపరి చేందుకు సిద్ధమవుతోందని తెలిపారు. కంట్రీ చికెన్ కో హైదరాబాద్‌లో ఆరోగ్యకరమైన, సరసమైన, ప్రామాణికమైన సరఫరాదారుగా తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరుచుకుందన్నారు. ప్రామాణికత, నాణ్యత, పరిశుభ్రత సమస్యలతో ఇబ్బంది పడుతున్న అనేక స్థానిక దుకాణాల మాదిరిగా కాకుండా, కంట్రీ చికెన్ కో తన కస్టమర్లకు తాజా, అత్యధిక నాణ్యత గల మాంసాన్ని స్థిరంగా పంపిణీ చేస్తోందన్నారు.



ప్రామాణికమైన నాటు కోడి (దేశీ చికెన్), ఇతర ఉత్పత్తులను విక్రయించనున్నట్లు తెలిపారు. వీటిని గ్రామ పెరట్లలో, ఫ్రీ రేంజ్ ఫారమ్‌లలో పెంచుతార న్నారు. స్టెరాయిడ్, యాంటీబయాటిక్ రహితంగా ఉంటాయన్నారు. మూడు కేటగిరీల్లో చికెన్ కలదన్నారు. అవి గ్రామాల్లోని కోళ్లు, ఫ్రీ రేంజ్ కోళ్లు, కొత్తగా ప్రారంభించిన న్యూట్రిసాఫ్ట్ చికెన్ అన్నారు. ఇది సాధారణ చికెన్‌కి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయ మన్నారు. ఎప్పుడూ తాజా చికెన్ అందించాలనేది మా ఉద్దేశమని తెలిపారు.

ఈ సందర్భంగా కో-ఫౌండర్ సీవోవో మహ్మద్ సమీ ఉద్దీన్ మాట్లాడుతూ విభిన్న శ్రేణి ఏడు పౌల్ట్రీ రకాలతో కంట్రీ చికెన్ కో అన్ని వర్గాల కస్టమర్లను ఆకట్టుకుంటుదని తెలిపారు. ప్రతి ఒక్కరూ రుచికరమైన మాంసాన్ని ఆస్వాదించవచ్చన్నారు. గుడ్లు, ఊరగాయలు వంటి ఉత్పత్తులు కూడా అందించనున్నట్లు తెలిపారు. కంట్రీ చికెన్ కో ఇటీవల కొత్త ఉత్పత్తిని ప్రవేశపెట్టిందన్నారు. న్యూట్రి సాఫ్ట్ చికెన్ సంప్రదాయ బ్రాయిలర్ చికెన్‌కు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం అన్నారు. ఒక కిలో లైవ్ బర్డ్ కేవలం రూ.179 సరసమైన ధరతో.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళు న్నామన్నారు. హైదరాబాద్‌లో 25 వేల మంది సంతృప్తి చెందిన కస్టమర్లు ఉన్నారన్నారు. నాణ్యత, ప్రామాణికత, నిబద్ధతకు అంకితం కావడంతో ఈ కస్టమర్ బేస్‌ను సంపాదించామని, ఇది నిరంతర వృద్ధికి కారణమన్నారు. ఎప్పటికప్పుడు ఈ కస్టమర్ బేస్ విస్తరిస్తుందన్నారు. కంట్రీ చికెన్ కో హైదరాబాద్ అంతటా తన ఉనికిని విస్తరింపజేస్తున్నం దున.. వినియోగదారులకు అత్యంత ప్రామాణికమైన పౌల్ట్రీ ఉత్పత్తులను అందించడానికి రెడీగా ఉన్నామ న్నారు. ఈ కొత్త స్టోర్ల యాడింగ్తో నగర వ్యాప్తంగా చికెన్ ప్రియులకు గో-టు డెస్టినేషన్‌గా మారడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రీ చికెన్ కో సీఎస్వో అభిషేక్ పటావర్ తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆర్థోపెడిక్ సర్జన్లకు అత్యాధునిక

# శస్త్ర చికిత్సపై అవగాహన

**హైదరాబాద్, సెప్టెంబర్19(కెరటం ప్రతినిధి)**

యువ ఆర్థోపెడిక్ సర్జన్లకు అత్యాధునిక శస్త్ర చికిత్సా పద్ధతులను బోధించడమే లక్ష్యంగా అపోలో హాస్పిటల్స్ సికింద్రాబాద్, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్)తో కలిసి తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ (టీవోఎస్ఏ), ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ (టీసీవోఎస్) ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో హెల్త్ సిటీలో గల అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్) లో 7వ ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ 2023 (ఏఏఎస్)ను ఆదివారం నిర్వహించారు. ఈ సమ్మిట్‌కు తెలంగాణ నుంచి వంద మందికి పైగా ఆర్థోపెడిక్ సర్జన్లు, యువ ఆర్థో ప్రొఫెషనల్స్ హాజరయ్యారు. జాతీయ, స్థానిక అధ్యాపకులచే దాదాపు 50 ఆర్థోపెడిక్ విధానాలు, సాంకేతికతలు అందించబడ్డాయి.

అపోలో హాస్పిటల్స్ (హైదరాబాద్) సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, ఏఏఎస్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమగ్ర బోధనా యువ ఆర్థోపెడిక్ సర్జన్లకు సరైన సూచనలు, శస్త్రచికిత్స సాంకేతికతలకు సంబంధించి జ్ఞానం, ప్రతిభను మెరుగుపరుచుకోవడంలో మార్గనిర్దేశం చేయడానికి ఉద్దేశించబడిం




దన్నారు. కొన్నేళ్లుగా మా సదస్సుకు ప్రతినిధుల నుంచి అపారమైన ఆదరణ లభిస్తుంద న్నారు. వారు ఎంతో విలువైన సమాచారాన్ని ఇక్కడ పొందగలుగుతున్నారని చెప్పారు.

ఇది ఎంతో మంది విద్యార్థుల కు కచ్చితత్వాన్ని పొందడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈ సమ్మిట్ టెక్నాలజీని ఉపయోగించి ఆర్థోపెడిక్ కేర్‌లో సరికొత్త హద్దులపై దృష్టి సారిం చిందన్నారు. ప్రధానంగా రోబోటిక్, ఏఐ ఆధారిత చికిత్సలు, శస్త్రచికిత్స కచ్చితత్వం, రోగి తొందరగా కోలుకోవడం, రోగులపై చికిత్సకు అయ్యే ఖర్చు భారాన్ని తగ్గించడంపై దృష్టి పెట్టామన్నారు. జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలో రోబోటిక్ మోకాలి మార్పిడి, కచ్చితత్వం, మెరుగైన ఫలితాలను లక్ష్యంగా చేసుకున్నామని తెలిపారు. ఈ సెమినార్ ఆర్థోపెడిక్ చికిత్సలో విప్లవాత్మకమైన సాంకేతికతలో అద్భుతమైన సామర్థ్యాన్ని చూపిందన్నారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, ఏఏఎస్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ మితిన్ ఆచి మాట్లాడుతూ దీర్ఘకాలిక ఫలితాలు, పరిశోధనల ద్వారా రోబోటిక్ సర్జరీ ఇంకా నిరూపించబడనప్పటికీ, హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీలో కప్ పొజిషనింగ్‌లో, తీవ్రమైన వైకల్య మోకాలి మార్పిడిలో ఇది కచ్చితంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విషయాల్లో నిరూపితమైందన్నారు. కచ్చితత్వంపై రాజీ పడకుండా, భారతదేశంలోని రోగులకు ఖర్చులను తగ్గించడానికి ఆత్మనిర్భర్ రోబోట్ సమాధానంగా ఉంటుందన్నారు.

## టైపిస్ట్ గణేష్ మృతికి సంతాపం..

**శామ్, సెప్టెంబర్19(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెంలోని కోర్టు ప్రాంగణంలో జాబ్ టైపిస్ట్ గా వృత్తి చేసుకుని జీవిస్తున్న గణేష్ మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ సంతాపం ప్రకటించారు. ఆదివారం ఆకస్మికంగా అనారోగ్యం పాలైన గణేష్‌ను ఖమ్మం తరలించగా, అక్కడ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. గత 30 సంవత్సరాలుగా గణేష్ కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో జాబ్ టైపిస్టుగా పని చేస్తున్నారు. కొత్తగూడెం న్యాయవాదుల తరఫున, కొత్తగూడెం బార్ అసోసియేషన్ గణేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన ప్రకటించారు. గణేష్ మృతికి సానుభూతిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని భార్ అసోసియేషన్ హాల్లో సమావేశమై కొత్తగూడెం బార్ అధ్యక్షుడు సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు సంతాపం ప్రకటించారు.

## సిఎంపిఎఫ్ వివరాలు ఇక ఆన్‌లైన్‌లో..

**శామ్, సెప్టెంబర్19(కెరటం ప్రతినిధి)**

సింగరేణి సంస్థ నందు సర్వీస్‌లో ఉన్న (అన్రోల్) ఉద్యోగులు, అధికారులు అందరూ వారి వారి సిఎంపిఎఫ్ ఖాతాలో జమ అయిన మొత్తం సిఎంపిఎఫ్ డబ్బుల వివరాలను ఆన్లైన్‌లో తెలుసుకునేందుకు వీలుగా సిఎంపిఎఫ్ కమిషనర్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేకమైన పోర్టల్‌ను ఏర్పాటు చేశారు. ఈ పోర్టల్ నందు దేశవ్యాప్తముగా ఉన్న బొగ్గు గని ఉద్యోగులు, అధికారులు అందరూ వారి వారి సిఎంపిఎఫ్ వివరాలను తెలుసుకొనవచ్చును. అయితే పోర్టల్ నందు పొందుపరచిన వివరాలలో ఏమయినా వ్యత్యాసములను గమనించినట్లయితే సంబంధిత ఉద్యోగి rao1974@cmpfo.gov.in, grievance@cmpfo.gov.in మెయిల్ అడ్రస్‌కు తమ ఫిర్యాదు వివరాలను తెలియపరచినట్లయితే సిఎంపిఎఫ్ అధికారులు ఆ ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించి సరైన వివరాలను పోర్టల్‌లో పొందుపరుస్తారు. ఈ పోర్టల్ కేవలం ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులకు మాత్రమే సంబంధించినది. సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొనవలసినదిగా అధికారులు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు గోదావరిఖని సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ లేదా కొత్తగూడెం సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ వారిని సంప్రదించాలని తెలిపారు.



## హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ ఔదార్యం

### గిరిజనులకు దోమ తెరలు, పిల్లలకు పలకల పంపిణీ

**శామ్, సెప్టెంబర్19(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలం కొమరం భీమ్ నగర్ అనే గిరిజన గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు దోమ తెరలు, బియ్యం, దుస్తులు, అరటిపండ్లు మరియు పిల్లకు పలకలు అందిచడం జరిగింది. గత 25 సంవత్సరల క్రితం వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చి ఆడివిలో కొన్ని కుటుంబాలు నివాసిస్తున్నాయి, కొన్ని రోజుల నుంచి వాతావరణ మార్పిడి వలన విష జ్వరాలతో బాధపడుతున్నరని తెలుసుకొని హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు దాతల సహాయసహకరాలతో వారికి దోమ తెరలు, బియ్యం, దుస్తులు, అరటి పండ్లు, పిల్లలకు పలకలు అందించడం జరిగింది. మిషన్ ఫర్ ట్రైబ్స్ అనే కార్యక్రమంలో భాగంగా రాజేష్, వారి కుటుంబ సభ్యుల సహాయసహకరాలతో గిరిజనులకు దోమతెరలు, బియ్యం, దుస్తులు, అరటి పండ్లు, పిల్లలకు పలకలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు లేంటిల్, నవీన్, వినయ్, మనీష్, ముకేష్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.